PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 314 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 07 నవంబర్ 2025

డిస్పీలకు శిక్షణ కార్యక్రమం



2లో

పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం


3లో





# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

**హైదరాబాద్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరపున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ మిగతా2లో...

# వందేమాతరానికి 150 ఏళ్లు



- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, 6(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, మిగతా2లో...

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**తిరుమల,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించు కుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు.ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి మిగతా2లో...

# కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

- ఓడించడానికి జూబ్లీహిల్స్ ఎన్నికను ఒక అవకాశంగా వారు భావిస్తున్నారు
- ఓటమి భయంతోనే రేవంత్ కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీలో ప్రచారం
- కాంగ్రెస్ నేతలు ఎన్టీఆర్ విగ్రహాలను పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుంది
- హెూంశాఖకు కాదు.. రేవంత్‌రెడ్డికి సహాయ మంత్రిగా బండి సంజయ్
- ఓ టీవీ చానల్‌తో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చి విస్మరించిన కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ ప్రజలు తీవ్ర కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. జూబ్లీహిల్స్ మిగతా2లో...

# బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి



**పాట్నా,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో మిగతా2లో...



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## మూడ్రోజుల పాటు మందు బంద్

**హైదరాబాద్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మిగతా2లో...

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్




**హైదరాబాద్, 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిగతా2లో...

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి




**హైదరాబాద్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మిగతా2లో...

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్


2లో

# బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

# డిస్పీలకు శిక్షణ కార్యక్రమం

## ● ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్స్‌లెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.




# వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

## ● ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో11.12 కోట్ల ఆస్తులు అటాచ్

**న్యూఢిల్లీ,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** టీమ్ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1లీబెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1లీబెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎలాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్టు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.

# కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలను తమకు వచ్చిన గొప్ప అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందుకే ఓటమి భయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 14 మంది మం త్రులు కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక ఉప ఎన్నిక కోసం కుల సంఘాలతో మీటింగ్‌లు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ పలు విషయాలను వెల్లడించారు. కేసీఆర్‌ను మిస్ అవుతున్నామన్న భావన ప్రజల్లో కనిపిస్తున్నదని, రెండేండ్ల అనంతరం వచ్చిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలని చూస్తున్నారని తెలిపారు. మూడోసారి 2023 ఎన్నికల్లో గెలిచిన గోపీనాథ్‌కు 16 వేల మెజార్టీ వచ్చిందని, నవంబర్ 14న ఆ మెజార్టీ దాటిపోతుందని ధీమా వ్యక్తంచేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

**హైదరాబాద్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ పక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనీఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనీఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రుపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**- మండల అభివృద్ధి అధికారి అద్వైత**

**- జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డా. ఏ. మధు**









**ఖానాపూర్ నవంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** బాల్య వివాహాలు చేయడం ఒక మూఢనమ్మకమని దానిని అరికట్టడం మన అందరి బాధ్యత అని మండల అభివృద్ధి అధికారి అద్వైత మరియు జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు ఏ. మధు పిలుపునిచ్చారు. ఖానాపూర్ మండలంలోని చైతన్య మహిళ మండల సమాఖ్య భవనంలో బాల్య వివాహాల పైన ఖానాపూర్ మండల గ్రామస్థాయి వీఏవో లకు మరియు గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శులకు షేర్ ఎన్జీవో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు జిల్లా బాలల సంక్షేమ పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీడీఓ అద్వైత మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాల వల్ల జీవితాలు చిద్రమవుతాయని చిన్నతనంలోనే వివాహం చేయడం వల్ల వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడు తుందని, తెలిసి తెలియని వయసులో కుటుంబం, బరువు, బాధ్యతలు మోయవలసి వచ్చి, వారి ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని, బాల్య వివాహాలను ఎవరు కూడా ప్రోత్సహించవద్దని పిలుపునిచ్చారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు ఏ మధు మాట్లాడుతూ బాల్య వివాహాలు హాలు జరిగించిన, ప్రోత్సహించిన, సహకారం అందించిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని, అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు కావడమే కాకుండా రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. **జిల్లా వన్ స్టాప్ సెంటర్ సఖి అడ్మిన్ శ్రీలత** మాట్లాడుతూ సరైన వివాహ వయసు వచ్చిన తర్వాతనే వివాహం జరిపించాలని, బాలల హక్కులకు అవరోధం కల్పించకుండా బాలల అభివృద్ధికి సహకరించాలని, ఒకవేళ ఎవరైనా బాల్యవివాహాలు జరుపుతున్నట్లు సమాచారం తెలిస్తే 1098 లేదా 100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఏపీఎం రమాదేవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కిషోర్ బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేశామని, స్నేహ సంఘాల ద్వారా బాల్య వివాహాల పైన బాల కార్మికుల పైన బాలికల ఆరోగ్యము మరియు అభివృద్ధి పైన చర్చ -గోష్టి లు జరుపుతున్నామని తెలియజేశారు. చైతన్య మండల సమాఖ్య అధ్యక్షురాలు తుడి ప్రభావతి, మండల సమైక్య పాలకవర్గం మరియు సీసీలు పద్మ, కరుణ, నూరున్నిస బేగం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్రీచ్ వర్కర్ రాజుల సుమన్, షేర్ ఎన్జీవో ప్రతినిధి జన్ను ప్రభాకర్, వివోఏలు , అన్ని గ్రామాల నుండి వచ్చినగ్రామసమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ రోడ్లు బాగు చేసేదేప్పుడు..?

- ప్రభుత్వం నిర్లక్ష్యంమ ఆర్అండ్బి అధికారులు నిర్లక్ష్యం మా
- ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆటలాడుతున్న అధికారులు
- రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు....
- పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు....
- ప్రయాణికుల ప్రాణాలకు ఏమైన్నాతే
- ఆర్అండ్బి అధికారులదే బాధ్యత



**నర్సంపేట నవంబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలో నర్సంపేట నుండి అశోక్ నగర్, పాఖాల్, చిలుకమ్మా నగర్, వెల్లే రోడ్డు చాలా ప్రమాదంకరంగా మారింది పగలు వాహనాల పై వెళ్లాలంటేనే ప్రమాదకరంగా ఉంటే రాత్రి వేళలో, మరి ప్రమాదకరంగా మారాయి రాత్రివేళలో ప్రయాణికులు ప్రయాణించాలంటేనే ప్రాణాలు గుప్పోట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు.. అలాగే రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి,రోడ్డు పై వెళ్తుండగా ఏమి కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ గుంతల రోడ్లను పరిష్కరించే వారే లేరా ఎందుకని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు దీనితోపాటు ఇదివరకే ప్రమాదాలు చాలా జరిగాయి. గతంలో పత్రికలో ప్రచురించగా పైన పటారం లోన లోటారంలాగా కంకర పోసి, పూర్తిగా చిప్స్ పోయకుండా వదిలేశారు, వారు పోసిన కంకర కొద్ది రోజులకే రోడ్డుపై తేలుతూ రోడ్డు పై వెళుతున్న టూవీలర్లు వాహన దారులు వాహనం( స్లిప్ఐ) జారిపడి ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పట్టించుకోవాలని ప్రయాణికులు కోరారు

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే...

**బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం**

**పరకాల అంబేద్కర్ విగ్రహం నందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష**

**పరకాల నియోజకవర్గ ఇంచార్జి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆముదాలపెల్లి మల్లేశంగౌడ్**






**పరకాల, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపేల్లి మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పరకాలలో అంబేద్కర్ జంక్షన్ లొ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశంగౌడ్ మాట్లాడుతూ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లే పల్లేకు విస్తరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు. దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు మల్లేశంగౌడ్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు..కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు ఈ మౌన దీక్ష కార్యక్రమానికి మాల మహానాడు నాయకులు SC సంఘ0 నాయకులు మద్దతు ఇచ్చినారని తెలిపినారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం SC సంఘ0 నాయకులు మార్క రఘపతి గౌడ్, చిర్ర హరీష్, ఏకు రాజు, అమ్మఒడి శ్రీనివాస్, ఏకు సుధాకర్, మచ్చ పోష లు, దండ్రే శంకర్, రవీందర్, రాజు, పరమేష్, బొచ్చు బాబు, మనిగంటి రమేష్ గుడికందుల సాంబయ్య దూలం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ది రికార్డ్ స్థాయి గెలుపు

**నవీన్ యాదవ్‌కు తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు**

**అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్**






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో గెలవబోయేది నవీన్ యాదవ్ అని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... చేతగాని దద్దమ్మలా బీసీ బిడ్డను రౌడీ అనడం సహించబోమని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి పుచ్చకాయల వీరభద్రం యాదవ్ లు మాట్లాడుతూ... నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ గత 40 సంవత్సరాలు నుండి తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి, ఎలాంటి ఆపద వచ్చినా నియోజకవర్గ స్థాయిలో నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న వ్యక్తులు అని అన్నారు. రేపటి ఎన్నికలలో గెలిస్తే ఉనికి కూడా ఉండదనే భయంతో ప్రతిపక్షాల నాయకులు, ముఖ్యంగా బిఆర్ఎస్ నేతలు అగ్రకుల అహంకారంతో నవీన్ యాదవ్ ను రౌడీగా ముద్ర వేసి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల యాదవ జనాభా ఉన్నప్పటికీ ప్రస్తుత అసెంబ్లీలో ఒక్క యాదవ ఎమ్మెల్యే లేకపోవడం చాలా దురదృష్టమని, నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. డేగల రాజు యాదవ్, రేళ్ళ పద్మ, కసర బోయిన వనజ,అప్కో గజేందర్ యాదవ్, డాక్టర్ నారబోయిన నరేష్ యాదవ్, వేల్పుల చక్రధర్ యాదవ్, చింటూ, ఐలేష్ యాదవ్, గాంధీ, కడారి శివ యాదవ్ కుమార్ చౌదరి యాదవ్ నాగుల శ్రీను యాదవ్, డోకు చంద్రశేఖర్ యాదవ్ మేకల గణేష్ యాదవ్, నిర్మల్ జిల్లా నుండి గజేంద్ర యాదవ్, సిద్దిపేట జిల్లా నుండి రాజు యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్ లు భారీ ఎత్తున మద్దతు ప్రకటించారు.

# పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం









**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**పరకాల, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల మండలం నాగారం గ్రామంలో గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బోనాల మధ్య ఘన స్వాగతం అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఇండ్ల గృహప్రవేశం చేశారు. లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ప్రథమంగా నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నా రు. ప్రతి అర్హుడికి దశలవా రీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు శిలాఫలకాలకే పరిమి తమ య్యాయని విమర్శిస్తూ, ప్రస్తు త కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామం లో మౌలిక వసతులను మెరుగు పరచడంలో ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు .ప్రజల సంక్షేమం కోసం నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఫుట్‌బాల్లో మెరిసిన భద్రాచలం పాండవుల గమన్ సత్య

**రాష్ట్ర స్థాయి అండర్-14 ఫుట్‌బాల్ జట్టులో ఎంపిక**

**400 మందిలో మెరిసిన భద్రాచలం ప్రతిభావంతుడు**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భద్రాచలానికి చెందిన యువ క్రీడాకారుడు పాండవుల గమన్ సత్య రాష్ట్రస్థాయి అండర్-14 ఫుట్‌బాల్ జట్టులో చోటు దక్కించుకొని విశేష ప్రతిభ చాటాడు. వికారాబాద్‌లో జరిగిన ఎస్.జి.ఎఫ్. రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి తన ప్రతిభతో తృతీయ స్థానం సాధించి భద్రాచలానికి గర్వకారణమయ్యాడు. పాండవుల గమన్ సత్య స్వర్గీయ పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు, పాండవుల మాధవరావు-విజయలక్ష్మి దంపతుల కుమారుడు. ఈ పోటీల్లో జిల్లాలోని 400 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18 మందిని ఫైనల్ జట్టుకు ఎంపిక చేశారు. ఈ 18 మందిలో భద్రాచలం ప్రాంతా నికి చెందిన ఇద్దరిలో ఒకడిగా గమన్ సత్య ఎంపిక కావడం విశేషం. క్రీడా పాఠశాలల్లో శిక్షణ పొందుతున్న గమన్ సత్య ప్రతిభను జిల్లా క్రీడా అధికారులు ప్రశంసించారు. స్థానికులు, క్రీడాభిమానులు గమన్ సత్యను అభినందిస్తూ, "భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి పేరుతెచ్చే క్రీడాకారుడిగా ఎదగాలని" ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నేనంటే నేను..

**ఒకే గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షులు ఇద్దరు ఉంటారా**

**అధికార పార్టీ వాళ్లకే ఐక్యమత్యం లేదు వాళ్లకు వల్లే పోటీ**

**నేనంటే నేనే కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు**



అధిక సంఖ్యలోఉన్న కార్యకర్తలు



ఎంఎల్ఏ ఆదేశాల మేరకు మండలం నాయకులు

**ఖానాపూర్ నవంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు పార్టీ లు విడిపోయి నేనంటే నేను. అని అధ్యక్ష పదవి ఎన్నుకున్నారు. నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల నాయకుల ఆధ్వర్యంలో ఒకరిని ఎన్నుకోవడం జరిగింది. అదే అధికార పార్టీకి చెందిన అధిక సంఖ్యలో ఉన్నాం అని మరికొందరు మరొక కమిటీ వేయడం జరిగింది. ఇందులో ఏది నిజం అది అబద్ధం ప్రజలకు అర్థుపట్టడం లేదు, అధికార పార్టీ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ అదే పార్టీ వాళ్ల పోటీ వచ్చి రెండు విభాగాలుగా చేరి రెండు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నుకోవడం గ్రామ ప్రజలకు నవ్వులటగా అనిపించింది. అసలు వారికి వారే పడకపోతే రానున్న స్థానిక ఎలక్షన్లో గ్రామంలో స్థానిక ఎలక్షన్ లో ఎలా పోటీ చేస్తారు. ఏవిదంగా పరిపాలిస్తారు ఏ విధంగా అభివృద్ధి చేస్తారు. అని అశోక్ నగర్ గ్రామంలో ప్రజల మాటలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలు ఏమి జరుగుతుంది. ఒక పార్టీలోనే ఐక్యత లేకపోతే అది అదికార పార్టీ అయితే ఏం జరుగుతుందో అని వేచి చూడాలి ప్రజలు..మరి...

# ప్రజా సేవకుడికి నేషనల్ సేవ అవార్డు..





**చిట్యాల నవంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వ్యవస్థాపకులు చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధాన చేయడం జరిగింది . ముఖ్యఅతిథిగా డాక్టర్ గూడూరు చిన్నారెడ్డి డాక్టర్ టీవీ రామకృష్ణ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్స్ మల్ల. డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు తనవంతుగా మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడంతో పాటు కరోనా మహమ్మారి విపత్కర సమయంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిస్వార్థంగా అనారోగ్యం బారిన పడినా వారికి సేవా చేయడంలేబర్ ఇన్సూరెన్స్ కార్డులు మరియు కళ్యాణ లక్ష్మి ,రైతు బీమా ,పింఛన్ల విషయంలో సరియైన అవగాహన కల్పించి వారికి లబ్ధి చేకూరేలాగా చేయడం జరిగింది. అన్నారుఅంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి డాక్టర్ టీవీ రామకృష్ణ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల


# విద్యార్థులను గోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం..

**- విద్యార్థులకు ఫీజు కష్టాలను తీర్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు...**

**- బోరబండ మీటింగ్ అనుమతులు రద్దు చేయడం అన్యాయం...**

**- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**





**కరీంనగర్,నవంబర్6(పీసీడబ్ల్యూ న్యూస్):** డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు మూతపడి నాలుగు రోజులవుతుందని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను, విద్యార్థులను గోసపెడుతుందని. బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలల కాలం గడిచిన నేటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం తో కళాశాల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు కళాశాలలు బంద్ కొనసాగుతుందని యాజమాన్యాలు ప్రకటించడంతో విద్యార్థులు అకాడమిక్ ఇయర్ నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల చదువుల కష్టాలను తీర్చాలనే దృఢ సంకల్పంతో ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని పదవ తరగతికి విద్యార్థినీ విద్యార్థులకు. లోగడ సైకిళ్లను పంపిణీ చేసి వారి రవాణా కష్టాలు తీర్చి అండగా నిలిచారన్నారు. నేడు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 12292 మంది విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన జీతం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తానని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల టెన్త్ ఎగ్జామ్ ఫీజు పూర్తిగా చెల్లించేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే గురువారం బోరబండలో షెడ్యూల్ ప్రకారం ఈరోజు సాయంత్రం బోరబండలో కొనసాగాల్సిన కేంద్రమంత్రి బండి సంజయ్ మీటింగ్ కుఅనుమతి ఇచ్చి రద్దు చేయడంపై ఆయన ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి పోలీసులు తలొగ్గడం సరికాదన్నారు.

# "స్వామియే శరణం అయ్యప్ప"

**'అయ్యప్ప స్వామి' నామస్మరణతో పులకించిన రామన్నపేట**

**దీపాల వెలుగులో తాళాల మ్రోగింపులతో 'ఓ నిశ్శబ్ద భక్తి' ప్రవాహాన్ని సృష్టించింది**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భక్తి పారవశ్యం... దీపాల వెలుగులు... తాళాల మ్రోగింపుల మధ్య రామన్నపేట గురువారం రాత్రి ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. అయ్యప్ప మాలధారులు నిర్వహించిన నగర సంకీర్తన కాలనీ వీధుల్లో ఓ నిశ్శబ్ద భక్తి ప్రవాహాన్ని సృష్టించింది. ప్రతి అడుగు అయ్యప్ప స్వామి జ్ఞాపకంతో నిండిపోగా, గురుస్వామి గొలుసుల తిరుమలరావు ముందుండి ఈ నగర సంకీర్తనకు నాయకత్వం వహించారు. భక్తులంతా "స్వామియే శరణం అయ్యప్ప" అన్న నినాదాన్ని జపిస్తూ ముందుకు సాగారు. నగర సంకీర్తన సాగినంతమేర రామన్నపేట, కాలనీవాసులు ఎంతో భక్తితో హారతులు ఇచ్చి స్వామి నామాన్ని జపించారు. బండి మనోజ్ ఆధ్వర్యంలో స్వాములకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తాడబోయిన రాంబాబు, బరిగల శేఖర్, చింతకాయల అంజయ్య, బండి మనోజ్, బార్ అనిల్, కట్ల నరసింహారావు గురు స్వాములు సహా పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలను ఓడించాలి...

**• జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.**







**కరీంనగర్ జిల్లా ప్రాథినిధి, నవంబర్6 (పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టుకోసం పాకులాడుతున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలో ఆయన పార్టీశ్రేణులతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక గెలుపు ద్వారా హైదరాబాద్ నగరంలో పట్టు సాధించేందుకే భారత రాష్ట్ర సమితితోపాటు భారతీయ జనతా పార్టీలు పాకులాడుతున్నాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించడం ద్వారా ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. రెండు పర్యాయాలు ఈ నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిందేమీ లేదని, అలాగే బీజేపీ వల్ల అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. బీజేపీ,బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాలను నమ్మొద్దని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్నమనేని నర్సింగరావు, శంకరపట్నం అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,గన్నేరువరం,శంకరపట్నం మండలాల పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి, నాంపెల్లి తిరుపతి, కోరం రాజిరెడ్డి, ఎం సదానందం,ఎగ్గని రమేశ్, వెంగళ శ్రీనివాస్, సంతోష్, వెంకటేశం, చింతం కుమార్, మల్లేశం, ఆడెపు అజయ్, మహేందర్ రెడ్డి, షారుఖ్, ఇసామొద్దీన్, రాజయ్య, దశరథం, మహేశ్, సాంబయ్య, మాతంగి అనిల్,బుర్ర తిరుపతి గౌడ్,చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఉదయ్, మాంకాళి మల్లికార్జున్, సంగు వేణు, నందికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవల్ మార్కెటింగ్ ఇన్వెస్ట్మెంట్స్ అన్నీ ఆన్లైన్ మోసాలు

**● ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి**

**● ఖమ్మం టూ టౌన్ ఎస్సై రమేష్**

**● ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరు**

**● సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింక్‌లు ఓపెన్ చేసి మోసపోవద్దు**


**● సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930కి ఫిర్యాదు చేయాలి**




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మల్టీలెవల్ మార్కెటింగ్ ఇన్వెస్ట్మెంట్స్ అన్నీ ఆన్లైన్ మోసాలని,ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ రమేష్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సైబర్ నేరాలపై ప్రజలకు, క్రీడాకారులకు, యువతకు ఎస్ఐ రమేష్ అవగాహన కల్పించారు ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనుమానాస్పద కాల్స్ కు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ-కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. ముఖ్యమైన పాస్‌వర్డ్‌లను తరచు మారుస్తూ ఉండాలన్నారు.

# చావరీయ కరణ్ సింగ్‌ను ఘనంగా సన్మానం చేసిన వాల్మీకి ఆలయ కమిటీ సభ్యులు...





**కరీంనగర్ టౌన్ నవంబర్ 06(పిసి డబ్ల్యూ న్యూస్):** ఈరోజు 06 నవంబర్ 2025న మహారాష్ట్ర రాష్ట్రము బల్హర్ష సిటీలోని మహర్షి వాల్మీకి ఆలయ కమిటీ అధ్యక్షుడు వేద్ ప్రకాష్ రాజోరా, వైస్ ప్రెసిడెంట్ లోకేందర్ లాహెూర్, రామ్ కుమార్ దుల్గుజ్, అనిల్ రమేష్ భౌత్ కమిటీ సభ్యులతో కలిసి చావరీయ కరణ్ సింగ్ ను సన్మానం చేశారు, చావారియ కరణ్ సింగ్ యొక్క ప్రతిభను, వాల్మీకి ఆలయానికి చేసినటువంటి సేవలను పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆలయ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వాల్మీకి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ విలువైన జీవితాన్ని నాశనం చేస్తుంది

- ర్యాగింగ్ వల్ల విద్యార్థి భవిష్యత్ అంధకారం
- ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి
- యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ర్యాగింగ్ వల్ల విద్యార్థి భవిష్యత్ అంధకారం అవుతుందని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం, పోలీసులకు సమచారం అందించాలని సూచించారు. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు, పోలీసులు కలిసి పనిచేసినప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు. చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని, మీ తల్లితండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చు: నూర్ మహమ్మద్ అలీ

**శ్రీ చైతన్య రామంతాపూర్ పాఠశాలలో మెగా రక్తదాన కార్యక్రమం**





**ఉప్పల్ నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** అన్న దానం చేస్తే ఓ పూట ఆకలి తీర్చొచ్చు. విద్యా దానం చేస్తే జ్ఞానం పంచొచ్చు. అదే రక్త దానం చేస్తే ప్రాణ దాతలు కావచ్చు అని అందుకే అన్ని దానాల కంటే రక్త దానం గొప్పది అని శ్రీ లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జ్ వేణుగోపాల్ అన్నారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ డా? ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మ దినోత్సవ సందర్భంగా శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు రామంతాపూర్ బ్రాంచ్ లో నిర్వహించారు.ఈ క్యాంపునకు రామంతాపూర్, మేడిపల్లి, తార్నాక బ్రాంచ్ నుంచి ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు స్వచ్ఛందంగా విచ్చేసి రక్తదానం దానం చేశారు. ఈ సందర్భంగా నారాయణగూడ జోన్ ఏజీఎం నూర్ మహ్మద్ అలీ మాట్లాడుతూ రక్త దానం చేయడం వలన ఇతరుల ప్రాణాలను కాపాడడమే గాకుండా కొన్ని తీవ్ర మైన వ్యాధుల నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుందని రక్త దానం చేయడమంటే మరొకరికి జీవితాన్ని ఇవ్వడ మని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రక్తదానం చేయాలని రక్తదానం చేయడం వలన ఎలాంటి ఆపద రాదని, వేరొకరి ప్రాణాలను కాపాడిన వారం అవుతామని,రక్తం దొరక్క ఇబ్బంది పడకూడదనే ఆశయం తో రక్త-దానం ప్రతి ఒక్కరు చేయవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణగూడ జోన్ ఆర్.ఐ.మల్లిఖార్జున నాయుడు,మేడిపల్లి ప్రిన్సిపల్ అనంత రామ్, తార్నాక ప్రిన్సిపల్ ప్రశాంతి, వైస్ ప్రిన్స్ పల్ శ్రీ కీర్తి కోన, డీన్ నాగారాజు, ఇంచార్జులు అరుణ్ కుమార్, వెంకటేష్ గుప్త మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొనండి


- తొర్రూర్ డిపో అభివృద్ధికి సహకరించండి.
- తొర్రూర్ టిజిఎస్ ఆర్‌టిసి డిపో మేనేజర్ పద్మావతి.



**తొర్రూర్ ప్రతినిధి,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపోలో డయల్ యువర్ డి ఎం కార్యక్రమంలో పాల్గొని డిపో అభివృద్ధికి సహకరించాలని డిఎం పద్మావతి కోరుతున్నారు.శుక్రవారం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ కార్యక్రమం కొనసాగుతుంది.కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు.మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053 డిపో మేనేజర్ తోరూర్.

# పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఇంచార్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పోష్ చట్టం -2013, ఫోస్కో చట్టం-2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ... ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు 'పోష్ చట్టం' రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు. పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షించేందుకు 'పోస్కో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సమ్రీన్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శతాబ్ది సంబర పిలుపు

- డిసెంబర్ నుంచి సభలు, సెమినార్లు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న జరిగే ప్రదర్శన, బహిరంగ సభకార్యక్రమాల సమాచారాన్ని ఇంటింటికి అందించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ప్రచారాన్ని ఒక ఉద్యమంలా నిర్వహించాలని యావన్మంది పార్టీ సభ్యులు, సానుభూతి పరులను ప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో లో మహ్మద్ సలాం - అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్రను, పోరాటాలను ప్రజల పక్షాన సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేసేందుకు గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా జరిగే ప్రచార కార్యక్రమాల ద్వారా వివరించాలన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలోఎంతో మంది త్యాగాలు చేసిన మహనీయులు ఉన్నారని త్యాగచరితను సైతం తెలియజేయాలన్నారు. భారతదేశంలోనే బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శతాబ్ది ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో జరగనుందన్నారు. వామపక్ష ఉద్యమ కేంద్రంగా పోరాటాల పురిటిగడ్డగా భాసిల్లిన ఖమ్మం స్వాతంత్ర్యానికి ముందు ఆ తర్వాత సువర్ణక్షర లిఖిత తెలంగాణ పోరాటంలోనూ కీలక భూమిక పోషించిందన్నారు. ఈ గడ్డపై నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎందరో పోరాడి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని ఆయన తెలిపారు. ఉద్యమ చరితకు అనుగుణంగా డిసెంబర్ మొదటి వారం నుంచి సభలు, సమావేశాలు, సెమినార్లు ఏర్పాటు చేయనున్నట్లు హేమంతరావు తెలిపారు. రచయితలచే కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి వందలాది మంది యువతీ, యువకులకు త్వరలో జనసేవాదళ్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నగరం సహా అన్ని మండలాల్లో బృందాలుగా ఏర్పడి ఇంటింటికి శతాబ్ది ఉత్సవ సందేశాన్ని అందజేయాలని ఆయన కోరారు. కార్యక్రమాల నివేదికను దండి సురేష్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



**భూపాలపల్లి:నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జన్మదినం సందర్భంగా గురువారం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, పరిపాలనా పరమైన పనితీరు, ప్రజల పట్ల సేవాభావం ప్రశంసనీయం అని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**- బీసీ నేత సురేష్ యాదవ్**




**మిర్యాలగూడ/నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పార్టీలకు అతీతంగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి బీసీల సత్తా చాటుదామని బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ పిలుపునిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలందరూ ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేయాలని కోరారు.బీసీలందరూ ఇప్పుడు ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ ను గెలిపించుకోకపోతే వచే ఎన్నికల్లో ఏ పార్టీ కూడా బీసీలకు టికెట్ లు ఇవ్వరని అన్నారు. గత 10 సంవత్సరాల నుండి పార్టీలకు అతీతంగా నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో పెద్ద ఎత్తున స్వచంధ కార్య క్రమాలు నిర్వహిస్తూ ఎంతో మంది పేద వాళ్లకు ఆర్థిక సహాయం చేస్తూ పేద విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు.

# హర హర మహాదేవ..!

**ఆద్యంతం.. భక్తి పారవశ్యం**

**సేవల్లో మెరిసిన సదర్ శ్రీను**

**రామేశ్వరంలో భజన భక్తులకు సన్మానంతో పాటు రాగి చెంబుల బహుకరణ**



**షాద్ నగర్, 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కార్తీక మాసం శివుడు - విష్ణువు ఇద్దరికీ అత్యంత పవిత్రమైన మాసం. ఈ నెలలో పవిత్ర స్నానాలు చేయడం, వ్రతాలు ఆచరించడం, దీపారాధన చేయడం, దానధర్మాలు చేయడం ఎంతో విశిష్టమైనవి. ఇంత గొప్ప పవిత్రమైన రోజున షాద్నగర్ ఉత్తర రామేశ్వరం దేవాలయం భజన భక్తుల పాటలతో, శివనామస్మరణతో ఆద్యాంతం భక్తజనంతో పులకించిపోయింది. దైవారాధనలో లీనమైన భజన మండలి భక్తులను ప్రముఖ సామాజికవేత, రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) అభినందించారు. భజన మండలి సభ్యులను సన్మానిస్తూ వారికి రాగి చెంబులను బహూకరిం చారు. పవిత్ర కార్తీక మాసం రోజున భజన భక్తులకు సేవ చేసే అదృష్టం కలిగించిన శివయ్యకు భక్తి శ్రద్ధలతో పూజల ఆచరిం చారు.అటు సేవలో..ఇటు ఆధ్యాత్మిక చింతనతో అందరికీ ఆదర్శంగా నిలిచిన సదర్ శ్రీను సేవలను పలువురు కొనియాడారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం: ఏన్కూర్ ఎస్సై




**ఏన్కూర్ నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏన్కూర్ TGRJC రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై అవగాహన కార్యక్రమం...సైబర్ నేరం జరిగిన గంటలోపు1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ–కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు.

## కోడూరి కావ్య హల్ది కార్యక్రమానికి హాజరైన మాజీ పిఎసి ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు



**నెక్కొండ 6(పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన స్నేహ ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ కోడూరి సంధ్యా రాణి – అశోక్ కుమార్ ల ప్రథమ పుత్రిక కోడూరి కావ్య హల్దీ కార్యక్రమానికి హాజరై, శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండల బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గిరగాని శ్రీనివాస్ దంపతులు, చల్లా పారిజాతం –నాగార్జున్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తాలో నిరసన




**షాద్ నగర్,నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయలేకపోవడం సిగ్గుచేటు... గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మరియు ఇంజనీరింగ్ కాలేజీలు స్వచ్ఛందంగా బంధు చేసుకొని ఉన్న కనీసం ప్రభుత్వం వారితో చర్చలు జరుపకపోవడం బాధాకరం... ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కాలేజీ యజమాన్యాలతో చర్చలు జరిపాలని వారు అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్,సాయి,బన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడాలి




**మంచిర్యాల జిల్లా, నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తాండూర్ సీఐ దేవయ్య తన కార్యాలయం ఆవరణలో రౌడీ షీటర్లతో సమావేశమై, వారిని నేర ప్రవృత్తిని విడనాడాలని కోరారు. మంచి ప్రవర్తన కనబరిస్తే, అధికారుల సూచన మేరకు భవిష్యత్తులో వారి రౌడీ షీట్లను తొలగించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 'రౌడీ షీటర్' అనే పదం వారి పిల్లల భవిష్యత్తును కూడా నాశనం చేస్తుందని ఆయన గుర్తు చేశారు.

# సిమెంట్ డీలర్స్ శ్రీనివాసులు, సాగరులపై చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట నవంబర్ 06,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ సాగర్. ప్రస్తుతం హమాలీ పనిచేయుచున్న కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్న డీలర్ పై చర్యలు తీసుకోవాలని, హైకోర్టు హమాలీ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నర్సంపేట శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని కలిసి ఈ క్రింది వివరాలను వివరించిన ఏఐఎఫ్టియు (న్యూ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం. నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్దన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుచున్నది. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వటం జరిగినది.



సాగర్ డీలర్ షిప్ తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగినది. తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హమాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫ్ వరంగల్ కి పై మూడు సిమెంట్ కంపెనీలకు సంబంధించిన నర్సంపేట డీలర్స్ అయినా శ్రీనివాసులు సాగరులపై చర్యలు తీసుకొని సజావుగా మా కార్మికుల హమాలీ పనులు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకొని మా కార్మికుల హక్కులను కాపాడాలని ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ బుర్ర ఆనంద్ ఈర్లపైడి భూమా అశోక్ బర్ల గౌరయ్య, మరియు ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్దన్, ఇప్ప బాబు, కుమారస్వామి, ఐలయ్య, రమేషు, నర్సింగం, రవి శ్రీనివాస్, శంకర్, లింగయ్య, రణధీర్ పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో మౌన దీక్షలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్

**● బీసీ జెఏసి రిజర్వేషన్ల పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరింప చేస్తాం ● బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట నవంబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ జెఏసి జిల్లా వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి జెఏసి మౌన దీక్ష కార్యక్రమానికి బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. నర్సంపేట మౌన దీక్షలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర బిసి జెఏసి నవంబర్ 2వ తేదీన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర బిసి జెఏసి రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిసి జెఏసి నాయకులు ప్రకటించిన అష్టాంగ ఆందోళనలలో భాగంగా గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ ల మౌన దీక్షలను వరంగల్ జిల్లాలో ఎక్కడికక్కడ బిసి జెఏసి, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో పాటు మూతికి నల్ల గుడ్డలు కట్టుకుని మౌన దీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జనాభాలో 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో ఎలా ఇచ్చారని జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగా, ఓట్లు వేయించుకునే యంత్రాలుగానే వాడుకుంటున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం




అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే మద్దతును ఇచ్చిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. బీసీ జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. బిసి జెఏసి ఆధ్వర్యంలో డిసెంబర్ మొదటి వారంలో పెద్ద ఎత్తున బీసీల ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, అదే విధంగా జనవరి 4వ వారంలో లక్షల మందితో వేల వృత్తులు... కోట్ల గొంతులు... అనే నినాదంతో హైదరాబాదులో మిలియన్ మార్చ్ తరహాలో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మౌన దీక్ష కార్యక్రమానికి బీసీ కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, లంబాడి జెఏసి లు మద్దత్తు తెలిపారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కడారి సురేష్ యాదవ్, కురిమిల్ల రమేష్, కో చైర్మన్లు




చిలువేరు కొమ్మాలు, ఓర్సు సాంబయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల జెఏసి వైస్ చైర్మన్ కానుగుల కుమారస్వామి, బీసీ మండల నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, శాలివాహన సంఘం గౌరవ అధ్యక్షులు చిలువేరు కొమురయ్య మేదర సంఘం జిల్లా నాయకులు శేర్ల శ్రీనివాస్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గొలనకొండ రవీందర్, ఉపాధ్యక్షుడు సూత్రపు సాంబయ్య, వల్లాజి సురేష్ కుమార్, కార్యదర్శి మొగిలిచర్ల రవీందర్, లంబాడి జెఏసి నాయకులు గుగులోతు కిషన్ నాయక్, జాటోతు బాలు నాయక్, భూక్య హరి ఎమ్మార్పీఎస్ నాయకులు నిరంజన్ మునిగే యాకూబ్, మాదాసి బాబు, గుండేటి వీరేష్ లంబాడి జెఏసి నాయకులు గుగులోతు కిషన్ నాయక్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కల్వచర్ల సత్యనారాయణ, మారేడుగొండ బ్రహ్మచారి, వడ్డెర సంఘం నాయకులు ఆలకుంట నాగులు బొంత శివ, బీసీ నాయకులు పాలడుగుల రాజేందర్, మేడి సంతోష్, మొర్రి కట్టయ్య బీసీ సంఘం నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ శాశ్వత పరిష్కారం



**● బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే అంతవరకు పోరాడుతాం ● బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్**

**మల్లంపల్లి మండల ప్రతినిధి నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ సభా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలలో



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 9వ షెడ్యూల్లో చేర్చాలని రాజ్యాంగ సవరణ చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు వచ్చే పార్లమెంటు సమావేశంలో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు బీసీల 42% కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని తెలంగాణలోని బిజెపి కాంగ్రెస్ ఎంపీలు మరియు బీసీమంత్రులు రాజీనామాలు చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు రాజ్యాంగ సంక్షోభం ఏర్పడితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ముంజల బిక్షపతి గౌడ్ ఈరోజు నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిమాండ్ చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం మరో తెలంగాణ ఉద్యమాన్ని మరో జిల్లా ఉద్యమాన్ని నిర్మిస్తామని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు రాజకీయాలకతీతంగా పార్టీలు జెండాలు ముఖ్యం కాదని ఎజెండా బిసి అని ముంజల అన్నారు బీసీ ఉద్యమంలో మైనార్టీలు ఎస్సీ ఎస్టీలు కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని బీసీ జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ఈ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నారు ఈ బ్లాక్ బ్యాడ్జీల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్ బీసీ జెఎసి ములుగు మండల అధ్యక్షులు రామంచి రామ ప్రతాప్ బిసి జేఏసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కందకట్ల సారయ్య సామాజిక న్యాయవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యాసబోయిన సాంబయ్య యాదవ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీసీ జేఏసీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు బీసీ జేఏసీ ములుగు జిల్లా నాయకులు గంద్రకోట జంపన్న మల్లంపల్లి మండల సాధన సమితి వ్యవస్థకు అధ్యక్షులు గోల్కొండ రాజు సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ బీసీ జేఏసీ ములుగు జిల్లా నాయకులు కారు పోతుల యాదగిరి గౌడ్ కాకి రవిపాల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాకి అశోక్ బాబు మాదిగ సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు భూక్య దేవా నాయక్ సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పి శ్యామల నాయక్ గౌడ జేఏసీ బీసీ నాయకులు చంద్రగిరి కుమార్ యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మెరుగు రాజు యాదవ్ టిఆర్ఎస్ నాయకులు కుక్కల సంపత్ గౌడ జేఏసీ నాయకులు గుండు రజినీకాంత్ గౌడ్ తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు

# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా




**నాలుగో టీ20లో సూపర్ విక్టరీ**

**48 పరుగుల తేడాతో విజయం**

**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**

**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**

**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**

క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు)లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది. అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో



వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ (5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తీ సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.

# ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

**• సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి**



ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా.. లేదా.. అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

# సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.



అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్‌తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.

# నలుగురు ఆటగాళ్లను వదులుకోనున్న చెన్నై





ఇండియన్ ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ ప్రారంభానికి ముందు డిసెంబర్‌లో వేలం జరగనుంది. దీని కోసం అన్ని ఫ్రాంచైజీలు తమ విడుదల, రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 15 నాటికి బోర్డుకు సమర్పించాలి. తన కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ని 5 సార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోని వచ్చే సీజన్‌లో ఆడటం దాదాపు ఖాయం. వేలంలో తమ పర్సు విలువను పెంచుకోవడానికి ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చో తెలుసుకోండి. వచ్చే ఏడాది ఐపీఎల్ 19వ సీజన్ జరగనుంది. దీనికి ముందు డిసెంబర్ మధ్యలో (రెండవ లేదా మూడో వారంలో) ఐపీఎల్ వేలం జరగవచ్చు. ఇది భారతదేశం వెలుపల యూఏఈలో నిర్వహించాలని యోచిస్తున్నారు. అన్ని ఫ్రాంచైజీలకు నవంబర్ 15న తమ రిటైన్, విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి చివరి తేదీ. ఇక్కడ మనం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గురించి మాత్రమే మాట్లాడుతున్నాము, ఈ ఫ్రాంచైజీ ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చు.

# డబ్ల్యూపీఎల్ 2026 రిటెన్షన్ లిస్ట్ విడుదల..





మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం. మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్ఠంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్‌లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్‌ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం. ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు. మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ.2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది. ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.

# మళ్లీ దైవశక్తికీ .. దుష్టశక్తికి మధ్య ఫైట్!




ఈ మధ్య కాలంలో అతీంద్రియ శక్తులకు సంబంధించిన కథలు తెరపైకి వస్తున్నాయి. కథ ఏదైనా అది ఎక్కడో ఒక చోట దైవశక్తితో .. దుష్టశక్తితో ముడిపడి కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో జరిగే ఈ కథలకు, పురాణ సంబంధమైన సంఘటనలు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెరపై చోటుచేసుకునే వీఎఫ్ ఎక్స్ ను ఆడియన్స్ ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ తరహా కంటెంట్ తోనే ఇప్పుడు చాలా ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో ఒకటైన 'జటాధర' రేపు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ సినిమాకి. వెంకటేశ్ కల్యాణ్ – అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన సినిమా ఇది. అలాగే సుధీర్ బాబు లుక్ కూడా మంచి మార్కులను కొట్టేసింది. ఈ నేపథ్యంలో వదిలిన టైటిల్ .. కంటెంట్ పై కుతూహలాన్ని పెంచింది. ఇక చాలాకాలం తరువాత శిల్పా శిరోద్కర్ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను చేయడం, ధన పిశాచిగా సోనాక్షి సిన్హా కనిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. లంకెల బిందెలు .. వాటికి కాపలాగా ధనపిశాచి ఉండటం, ఆ ధనం జోలికి అది ఎవరినీ రానీయకపోవడం వంటి జానపద కథలు మనం చిన్నప్పుడు చదువుకున్నాం. అలాంటి ఒక జానపద కథకి పురాణ సంబంధమైన నేపథ్యాన్ని జోడించి అల్లుకున్న కథ ఇది. అటు దుష్టశక్తికి .. ఇటు దైవశక్తికి మధ్య కథానాయకుడి సాహసాలు హైలైట్ గా నిలవనున్నాయి. ఈ సినిమాతో సుధీర్ బాబు హిట్ కొడతాడేమో చూడాలి మరి.

# గురుశిష్యుల మధ్య ఇగో వార్.. ఆసక్తికరంగా 'కాంత' ట్రైలర్



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలున్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడంతో ఆ అంచనాలు మరింత పెరిగాయి. "కాంత ప్రపంచం ఈరోజు ఆవిష్కృతమవుతోంది" అంటూ దుల్కర్ సల్మాన్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలలో ట్రైలర్‌ను పంచుకున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై తీవ్రమైన ఆసక్తిని రేపుతోంది. కథ మొత్తం ఓ సూపర్‌స్టార్ టి.కె. మహాదేవన్ (దుల్కర్ సల్మాన్), అతడిని తీర్చిదిద్దిన గురువు, దర్శకుడు అయ్య (సముద్రఖని) మధ్య సాగే అహంకారాల పోరు చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. "నిన్ను హీరోగా నిర్మాతలు అంగీకరించేలా చేశాను" అని అయ్య చెప్పడంతో మహాదేవన్ ఆయన కాళ్లపై పడి కృతజ్ఞత చాటుకునే సన్నివేశంతో ట్రైలర్ మొదలవుతుంది.

అయితే, ఓ పత్రికలో వచ్చిన వార్త, ఆ తర్వాత వచ్చే ఒక ఫోన్ కాల్ వీరిద్దరి మధ్య సంబంధాలను పూర్తిగా మార్చేస్తుంది. గురుశిష్యుల మధ్య అహంకారాలు తలెత్తుతాయి. తన గురువు అయ్యను పక్కనపెట్టి, మహాదేవన్ సినిమాను తన చేతుల్లోకి తీసుకుంటాడు. తాను సూచించిన క్లైమాక్స్‌తోనే సినిమా విడుదలవుతుందని తేల్చి చెబుతాడు. ఈ సూపర్‌స్టార్, దర్శకుడి మధ్య ఆధిపత్య పోరులో కథానాయిక (భాగ్యశ్రీ బోర్సే) నలిగిపోతుంది. ఒకవైపు దర్శకుడు చెప్పినట్టు నటిస్తానని ఆమె అయ్యకు మాట ఇస్తుంది, మరోవైపు సహనటుడు మహాదేవన్‌తో ప్రేమలో పడుతున్నట్టు కనిపిస్తుంది. ఈ ఉత్కంఠభరిత డ్రామాలో ఏం జరిగిందనేదే 'కాంత' కథ.


వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇప్పుడు ఈ నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామా, ఆ కాలంలోని సంప్రదాయాలు, ఆధునికత మధ్య సంఘర్షణను కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని చిత్రబృందం చెబుతోంది. స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి డాని సాంచెజ్ లోపాజ్ సినిమాటోగ్రఫీ అందించగా, జాను చంతర్ సంగీతం అందించారు.

# కేజీఎఫ్ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూత



కన్నడ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన, చికిత్స పొందుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కన్నడ సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. హరీశ్ రాయ్ అనేక కన్నడ చిత్రాల్లో విలక్షణమైన పాత్రలతో మెప్పించారు. ముఖ్యంగా 1995లో వచ్చిన 'ఓం' సినిమాలో డాన్ రాయ్ పాత్ర, ఇటీవలే విడుదలైన 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా పాత్ర ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా ఖాసిం చాచా పాత్రతో ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులయ్యారు. గత మూడేళ్లుగా ఆయన క్యాన్సర్‌తో తీవ్ర పోరాటం చేశారు. తన అనారోగ్యం గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. 'కేజీఎఫ్' సినిమాలో తాను గడ్డంతో కనిపించడానికి వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, "క్యాన్సర్ వల్ల నా గొంతు వద్ద వాపు వచ్చింది. ఆ వాపును కప్పిపుచ్చుకోవడానికే గడ్డం పెంచాను. విధిని ఎవరూ తప్పించుకోలేరు కదా" అని ఆయన చెప్పిన మాటలు అందరినీ కదిలించాయి. ఆయన అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో పలువురు కన్నడ నటీనటులు ముందుకు వచ్చి సాయం అందించారు. అయినప్పటికీ, క్యాన్సర్‌తో పోరాటంలో ఆయన ఓడిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!




చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.

# బచ్చన్ పాపకు నవంబర్ పరీక్షలు



మాస్ మహారాజా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీతో తన గ్లామరస్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి మనసుల్నీ ఎట్రాక్ట్ చేసిన భామ భాగ్యశ్రీ బోర్సే. నటిగా మిస్టర్ బచ్చన్ తో అరంగేట్రం చేసిన భాగ్యశ్రీ, రెండో సినిమాగా విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ చేసింది. ఈ రెండు సినిమాలూ సక్సెస్ అవకపోయినా భాగ్యశ్రీకి టాలీవుడ్ లో అవకాశాల పరంగా కొరత లేదు. తన అందం, అభినయం కారణంగా భాగ్యశ్రీ కి వరుస ఆఫర్లు వచ్చాయి. అందులో భాగంగానే తన వద్దకు వచ్చిన ఆఫర్లను అందుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు నవంబర్ లో చాలా పెద్ద పరీక్షనే ఎదుర్కోబోతుంది. అమ్మడు నటించిన సినిమాలు రెండు వారాలా గ్యాప్ లో వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన కాంత సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే.ే నవంబర్ 14న కాంత రిలీజ్ కాంత సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, మలయాళ భాషల్లో దుల్కర్ కు మంచి క్రేజ్ ఉండటంతో ఈ పీరియాడికల్ డ్రామాపై విపరీతమైన బజ్ నెలకొంది. కాంత మూవీలో భాగ్యశ్రీ నటిగా కనిపించనుండగా, ఈ క్యారెక్టర్ తో ఆడియన్స్ ను ఆకట్టుకుని మంచి రిజల్ట్ అందుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. అదే జరిగితే కాంత సినిమా భాగ్యశ్రీ ఖాతాలో తొలి హిట్ గా నిలుస్తుంది. కాంత రిలీజైన తర్వాత నవంబర్ లోనే భాగ్యశ్రీ నుంచి మరో సినిమా రానుంది. అదే ఆంధ్రా కింగ్ తాలూకా. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఓ హీరో అభిమాని జీవితం ఆధారంగా రూపొందింది. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ ఎనర్జిటిక్ రోల్ లో కనిపించనుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయితే అటు మాస్, ఇటు క్లాస్ ఆడియన్స్ కు అమ్మడు కనెక్ట్ అవుతుంది. పైగా ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో ఆంధ్రా కింగ్ తాలూకాపై మంచి అంచనాలున్నాయి. ఈ రెండు సినిమాలతో మంచి ఫలితాల్ని అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. వీటిలో ఏ ఒక్క సినిమా హిట్టైనా భాగ్యశ్రీ కెరీర్ కు బూస్టప్ దక్కినట్టే. మరి నవంబర్ నెల అమ్మడికి ఏ మేర కలిసొస్తుందో చూడాలి.

# రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి సెన్సార్ పూర్తి




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' విడుదలకు సిద్ధమైంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి %U/A% సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ గురువారం అధికారికంగా ప్రకటించింది. సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. "'ది గర్ల్‌ఫ్రెండ్'కు %U/A% సర్టిఫికెట్ వచ్చింది. తీవ్రమైన డ్రామా, అందరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలు, అద్భుతమైన నటనను రేపు వెండితెరపై చూడండి" అని పేర్కొంది. ఈ చిత్రంలో రష్మికకు జోడీగా దీక్షిత్ శెట్టి నటించారు.

ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తన బాయ్‌ఫ్రెండ్ విక్రమ్ (దీక్షిత్ శెట్టి)తో కొంతకాలం బ్రేక్ తీసుకుందామని భూమి (రష్మిక) చెప్పే సంభాషణతో ట్రైలర్ మొదలవుతుంది. విక్రమ్ పాత్రలో అహంకారం, హింసా ప్రవృత్తి, స్వార్థం, అనుమానం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అతనితో టాక్సిక్ రిలేషన్‌షిప్‌లో చిక్కుకుని, బయటకు రాలేక సతమతమయ్యే అమ్మాయిగా రష్మిక పాత్రను పరిచయం చేశారు. ఈ బంధంపై అనుమానాలు వ్యక్తం చేసే స్నేహితురాలి పాత్రలో అను ఇమ్మాన్యుయేల్ కనిపించారు.